# జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో స్పాట్ ప్రవేశాలు నేటి నుంచి

**కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో మిగిలిపోయిన బీటెక్ సీట్ల భర్తీ కోసం బుధవారం నుంచి స్పాట్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రారంభించనున్నట్లు వర్సిటీ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు. ఈ ప్రవేశాలను కళాశాలల వారీగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటిరోజు వర్సిటీ క్యాంపస్ కళాశాలతో పాటు సుల్తాన్‌పూర్, జగిత్యాల కళాశాలల్లో మిగిలిపోయిన 36సీట్లకు మాత్రమే కౌన్సెలింగ్ జరుగుతుందని వివరించారు. వర్సిటీ క్యాంపస్ కళాశాలలో బయోటెక్నాలజీలో 4, కెమికల్ ఇంజినీరింగ్‌లో 6, మెటలర్జికల్‌లో 11, జియోఇన్ఫర్మేటిక్స్‌లో 4, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ సెల్ఫ్ ఫైనాన్స్‌లో 1సీటు ఉండగా.. జగిత్యాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో 2, సుల్తాన్‌పూర్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో 8 సీట్లు ఉన్నాయి. ఈ నెల 20న మంథని, రాజన్న సిరిసిల్ల, పాలేరు, 21న మహబూబాబాద్, వనపర్తి, కోస్గి కళాశాలల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ జరుగుతుందన్నారు.

# ఐసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

**కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో ఐసెట్ కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. మొత్తం 560మంది విద్యార్థులకుగాను 527మంది హాజరుకాగా వారి ధ్రువపత్రాలను సిబ్బంది పరిశీలించి రసీదులు అందజేశారు. కౌన్సెలింగ్ బుధవారం కూడా కొనసాగుతుందని ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ చెప్పారు.



ప్రవేశాల విభాగంలో వేచి ఉన్న విద్యార్థులు